అడల్ట్స్ ఓన్లీ కథ

# మమతల వనం

అత్యద్భుతమైన శుభముహూర్తాన వధూవరులకి కళ్యాణం జరిగింది. వధువు రాధిక, వరుడు మురళి. శోభన ముహూర్తమే తరువాయి. అది కూడా నిశ్చయమయిపోయింది. ఆ శుభఘడియ రానే వచ్చింది. ఆ గదిలో తీపి పదార్థాలు లేవు. మంచం మీద మల్లెపూలు లేవు. నిత్యజీవితంలో ఎదురుపడే సాధారణ పడకగదిలా ఉంది. దోమలు కుట్టకుండా ఆలవుట్ వేసుంది. రెండు అగరొత్తులు మాత్రం సువాసనలు వెదజల్లుతూ కాలుతున్నాయి.

గదిలోకి అడుగుపెట్టింది రాధిక. తలుపు గడియవేసింది. ఆమె చేతిలో పాలగ్లాసు లేదు. గదిలోకైతే వచ్చింది కాని అక్కడి నుంచి ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయింది. తల దించుకునే ఉంది.

'అతను నన్ను చూశాడా? చూడలేదా? చూసే వరకు ఇలాగే నిలబడాలా? చూసినా చూడనట్టు నటిస్తున్నాడా?' అంటూ రాధిక మనసు పరిపరి విధమైన ఆలోచనలతో సతమతమైపోతున్నది.

అరుణ్ కుమార్ ఆలూరి

రాధిక రాగానే మురళి చూశాడు. కానీ ఆమె అక్కడే ఎందుకు నిలబడిపోయిందో అతనికి అర్థం కావడంలేదు.


'ఇలా రా!' అని అందామా? వద్దా? అని ఆలోచిస్తున్నాడు. చివరికి ''హాయ్'' అన్నాడు. కానీ ఆమె నుండి ఏ స్పందనా రాలేదు. అలాగే తలవంచి నేలకేసి చూస్తోంది. అతను పిలిచిన పదం గొంతు దాటి రాలేదు. అతనికున్న కంగారుకి మాట గొంతు లోపలే ఇరుక్కుపోయింది. మొదటిసారి మొహమాటం అంటే ఏంటో అర్థమవుతోంది మురళికి. విక్స్‌బిళ్ల యాడ్‌లోలాగా గొంతు సవరించుకున్నాడు.

ఆ చిరు అలికిడికి ఆమె తల అలాగే ఉంచి కళ్లని మాత్రం నెమ్మదిగా పైకెత్తసాగింది. మురళి ఆమె కళ్లనే చూస్తున్నాడు. ఆమె తన కంటిచూపును నేలపైనుంచి అలా పైకి సారిస్తూ, మంచంవైపు కదుపుతూ మురళి పాదాల చెంత చూపుని కేంద్రీకరించింది. పాదాలకు ఉన్న గోరింటాకు వల్ల అవి ఎంతో అందంగా కన్పిస్తున్నాయి. కంటిచూపుని మరికాస్త పైకి సారించింది. పట్టు ధోవతి మెరసిపోతోంది. వంకర టింకరగా ధోవతి కట్టుకున్నట్టు స్పష్టంగా అర్థమవుతోంది రాధికకు.

అతనికి కట్టుకోవడం రాదని గుర్తొచ్చి కిసుక్కున నవ్వింది. ఆ నవ్వు మురళిలో ఆందోళన పెంచింది.

'ఎందుకు నవ్వింది? ఏమన్నా బాలేదా?' అనుకుంటూ ఆపాదమస్తకం చూసుకున్నాడు. 'అన్నీ బాగానే ఉన్నాయే!' అనుకున్నాడు.

ఆమె తన కళ్లని మరికాస్త పైకి లేపి చూసింది. పట్టు చొక్కా, గోరింటాకు పండిన చేతులు, చేతికి బ్రాస్‌లెట్, చేతి వేళ్లకి ఉంగరాలు. చూపుని మరి కాస్త పైకనడానికి వీలుకావట్లేదు. లాభం లేదని తలనే నెమ్మదిగా పైకెత్తింది. అప్పటి వరకు రాధికని చూస్తున్న మురళి వెంటనే చూపుని మరల్చాడు. అతని ముగ్ధమనోహర రూపం రాధిక మనస్సుని



దోచేసింది. పెళ్లి హడావిడిలో పడి పక్కనే ఉన్నా అతన్ని సరిగ్గా చూడలేకపోయానని చాలా బాధపడింది. ఇప్పుడా కోరిక తీరినందుకు ఎంతో ఆనందంతో ఆమె మొహం మిరుమిట్లు గొలుపుతోంది. అతడి ఛాయా చిత్రాన్ని అలాగే తన మనోఫలకంపై ముద్రించింది. అంతటి అందగాడు తన భర్త కావడం అదృష్టం అని మురిసిపోయింది. క్షణమొక యుగంలా గడుస్తోంది అక్కడి సమయం.

అతను గదిని ఆసాంతం పరిశీలిస్తూ చూపుని రాధికవైపు మరల్చగానే, రాధిక అప్పుడు ఆ గదిని పరిశీలించడం మొదలుపెట్టింది. అలా ఒకరి చూపును ఒకరు తప్పించుకుంటూ దిక్కులు చూస్తున్నారు. మన్మథుడు బాణం వేశాడో, ఏదన్నా అద్భుతం జరిగిందో తెలియదు కాని, ఇద్దరి చూపులు ఒకదాన్నొకటి ఢీకొని కౌగిలించుకున్నాయి. ఒకరి కళ్లలోకి మరొకరు అలాగే చూసుకున్నారు. వెంటనే తేరుకుని చిరునవ్వులని విసురుకున్నారు. అతను నవ్వుతుంటే ఆ నవ్వుని అంత దూరం నుంచి ఆస్వాదిస్తున్నందుకు తనను తానే దూషించుకుంది. మురళి ''హాయ్'' అన్నాడు కాస్త బిగ్గరగా. అది రాధిక చెవిదాక స్పష్టంగా చేరలేదు. ఏదో చప్పుడైనట్లు అనిపించి అప్రయత్నంగా ''ఆ..'' అంది.

ముచ్చటగా మూడోసారి గొంతు ధ్వని పెంచి ''హాయ్'' చెప్పాడు మురళి.

చిరునవ్వుల్ని చిందిస్తూ ''హాయ్'' అంది రాధిక. ఆ నవ్వులో ఆమె పలువరుసలు ఎంతందంగా ఉన్నాయో! ఎర్రటి దొండపండులాంటి పెదాల మధ్య తెల్లని పలువరుస, కళ్లలో మనఃస్ఫూర్తిగా నవ్వుతున్న కాంతి, సిందూర వర్ణమైన బుగ్గలు, వాటిమీద పడిన సొట్టలు, ఎనిమిదో వింత చూస్తున్నట్టుగా ఉంది మురళికి. కన్నార్పకుండా ఆ నవ్వే మోముని అలాగే చూడసాగాడు. తేరుకొని మురళి కూడా నవ్వి ''ఇలా రా!'' అంటూ తన పక్కనే కూర్చోమన్నట్టుగా చేతిని చూపిస్తూ, కళ్లతో సైగ చేశాడు.

అప్పుడు కదిలింది పాదం. పట్టీల శబ్దాలు ఘల్లున సవ్వడి చేస్తూ శ్రవణానందకరంగా స్వాగతం పలుకుతోంటే గాజుల చప్పుళ్ళు పట్టీల శబ్దానికి వినసొంపుగా తాళం వేస్తుంటే, లయబద్ధంగా ఒక్కో అడుగు ముందుకేస్తూ నడుస్తోంది. రాధికని ఆపాదమస్తకం గమనించసాగాడు. నిండుపున్నమి వెన్నెలలా కాంతులీనుతున్న మోము, లేత గులాబి పట్టు చారలో సన్నటి నడుము, దానిపై వడ్డాణం, అందమైన మెడ, ఆ మెడకు అందాన్నిచ్చే తాళిబొట్టు దానికి తోడు మరిన్ని పసిడిగొలుసులు. వాహ్! బాపు బొమ్మ కదిలొస్తున్నట్టుగా ఉంది మురళికి. తను దగ్గరవుతున్న కొద్దీ ఆమె జడలోని మల్లెపూల మకరందం మనసులో కోరికలను రెచ్చగొడుతున్నాయి. మల్లెపూవు మాధుర్యం విలువెంతో అప్పుడు తెలిసొచ్చిందతనికి.

రాధిక వచ్చి మురళి పక్కన ఇటు దగ్గర, అటు దూరం అనలేని ప్రాంతంలో మంచంపై కూర్చుంది. అంత అందాన్ని అంత దగ్గర నుండి చూడటానికి అతనికి రెండు కళ్లూ చాలడం లేదు. 'ఇప్పుడేం చేయాలి?' ఇద్దరి మనసుల్లో మెదులుతున్న ప్రశ్న. మళ్లీ అదే నిశ్శబ్దం, అదే దిక్కులు చూడటం.

ఏదో గుర్తొచ్చినట్లు మొహం పెట్టి మళ్లీ వెంటనే ఏదో మరచిపోయినట్టు ముఖకవళికలు మార్చి చటుక్కున లేచి నిలబడింది. మురళి కూడా అప్రయత్నంగా లేచాడు. అప్పుడు రాధిక వంగి మురళి పాదాలను తాకుతూ ఆశీర్వాదం కోసం ఎదురుచూస్తోంది. రాధిక వేళ్లు మురళి పాదాలను తాకగానే ఒక గెంతులో వెనక్కి దుమికి ''ఏంటది?'' అన్నాడు.

తెలిసి అడిగాడో తెలుసుకుందామని అడిగాడో అర్థం అవక లేచి నిలబడి అతన్నే ఆశ్చర్యంగా చూడసాగింది.

''నాకిలాంటివన్నీ నచ్చవు'' మెల్లిగా చిరునవ్వులు ఒలకబోస్తూ చెప్పాడు మురళి.

''భర్త దేవునితో సమానం అన్నారు. అందుకే మీ ఆశీర్వాదం కోసం...'' అంది రాధిక.

''ఎవరు చెప్పారు?'' అడిగాడు మురళి.

''పంతులుగారు చెప్పారు!'' అమాయకంగా బదులిచ్చింది రాధిక.

''మనిద్దరం దాదాపు ఒకే వయసువాళ్లం. అలాంటప్పుడు నువ్వు నా పాదాలకి నమస్కరించడం..?''

''భర్త పాదాలకు నమస్కరిస్తే భార్యకు శుభప్రదం! పొద్దున లేవగానే ఆ పాదాలకు నమస్కరిస్తే అంతకంటే పుణ్యం మరొకటుండదంటా!''

ఆమె అమాయకత్వానికి మురళికి నవ్వొచ్చింది.

''దీవించండి'' బతిమాలుతున్నట్టుగా అడిగింది రాధిక.

''కానీ, ఏమని దీవించాలో నాకు తెలియదు'' అన్నాడు మురళి.

''మీ ఇష్టం! ఏదో ఒకటి అనండి. ప్లీజ్'' అని మళ్లీ అతని పాదాలు నమస్కరించింది.

''శీఘ్రమేవ కళ్యాణ ప్రాప్తిరస్తు'' అన్నాడు.

కిసుక్కున నవ్వి, ''నాకు ఆల్

## నేనంత పెద్దదాన్ని కాదు

**హన్సిక ఇటీవల కాలంలో బాలీవుడ్ యువ హీరో అఫ్తాబ్‌తో లవ్వులో పడిందనే వార్తలు జోరుగా ప్రచారంలోకి వచ్చాయి. దాంతో చిన్నపిల్లయినా పెద్దగా రెస్పాండ్ అయింది హన్సిక. 'అసలేంటిదంతా? ప్రేమించేంత పెద్ద వయసు నాకు ఇంకా రాలేదు. నేనింకా చిన్నపిల్లను. పైగా వయసులో నాకన్నా వయసులో ఎంతో పెద్దయిన అఫ్తాబ్ లాంటి వాళ్లతో నాకు లింకులు పెడుతున్నారు. ఇదంతా కొంతమంది పని లేని వాళ్లు చేస్తున్న ప్రచారం' అంటూ కొట్టి పారేసింది హన్సిక.**



రెడీ పెళ్ళైందండి. అదీ మీతోనే!'' తల పైకెత్తి మురళి కళ్ళలోకి సూటిగా చూస్తూ కొంటెగా అంది రాధిక.

''సారీ ! శీఘ్రమేవ సుపుత్ర ప్రాప్తిరస్తూ'' అన్నాడు.

''అమ్మాయిలంటే ఇష్టం లేదా? అబ్బాయే కావాలా?'' అలాగే ఉండి అంది.

''అలాంటిదేం లేదు! నోట్లోంచి అలా వచ్చేసిం దంతే! నువ్వు ముందులేచి అక్కడ కూర్చో'' అన్నాడు.

ఆమెది అమాయకత్వమో, గడుసుతనమో అర్థం కాలేదు అతనికి. రాధిక మంచంపై కూర్చో గానే అతనూ కూర్చున్నాడు.

''నీకు...'' అంటూ ఇద్దరూ ఒకేసారి ఏదో అడగబోయి ఆగిపోయారు.

''మీరు చెప్పండి'' అంది రాధిక.

''ఫర్వాలేదు, నువ్వు చెప్పు'' అన్నాడు మురళి.

''మీరు చెప్పాక చెప్తాను. మీరు చెప్పండి''

''నీకేదంటే ఇష్టం''

''అంటే?''

''అంటే...! ఎందులో అయినా సరే ఏదంటే ఇష్టం? ఐమీన్ టుసే అన్నింట్లోను నీ ఇష్టాలేంటో చెప్పు'' అన్నాడు.

''అమ్మ, శైలజ.., జాంపండు.., టమాటా ఫ్రై.., హృతిక్‌రోషన్., తెలుపురంగు.., మావూరు.., ఇంకా.. మీరు'' అంది తలదించు కుని సిగ్గుపడుతూ! 'ఇంకా..మీరు' అన్న పదం మురళి మనసులో గింగిర్లు తిరుగుతోంది! ఇప్పటి వరకు తనతో చాలామంది అమ్మాయిలు ''నువ్వంటే ఇష్టం'' అని చెప్పారు, కాని వాటిల్లో ఎందులోను లేని అద్భుతమైన భావనా, ప్రేమ రాధిక గొంతులో ఆమె మాటల్లో కన్పించాయి. ఆనందం వల్లో, సిగ్గువల్లో మురళి నవ్వుతూ ఆమెని చూస్తున్నాడు. అతని చూపు ఆమె చేతుల దగ్గర ఆగిపోయింది. తెల్లని చేతులకు అందంగా వేయబడిన గోరింటాకు ఎర్రగా పండి ఎంతో అందాన్నిస్తుండగా, ఆమె చేతి గాజులు, ఆ చేతు లకు మరింత శోభను చేకూర్చాయి.

''మీకేవంటే ఇష్టం'' సన్నగా అడిగింది రాధిక.

''అమ్మా.., నాన్న.., ఇల్లు.., పొలాలు.., గుత్తొంకాయకూర, బాపు బొమ్మలు, వారపత్రి కలు''

''అంటే.. నేనంటే ఇష్టం లేదా?'' మెల్లిగా అంది.

''ఇష్టపడకుండానే పెళ్ళి చేసుకున్నానా?'' కొంటెగా చెప్పాడు మురళి.

'అలాంటప్పుడు ఆ మాటేదో నోటితో- నువ్వంటే ఇష్టం అని చెప్తే ఎంత సంతోషించేదాన్ని! అయినా ఈ మగాళ్ళంతా ఇంతే ఓ పట్టాన బయడ పడరు' అనుకుంది.

''పడుకుందామా! బాగా అలసిపోయాను. నిద్దరొస్తుంది!'' అడిగింది రాధిక.

అమాయకంగా అడిగేసరికి కాదనలేక నవ్వుతూ తలూపాడు మురళి. అలా ముగిసింది వారి తొలిరేయి.

★ ★ ★

రెండోరోజు రాత్రి మురళి తన మనసులో మాటని చెప్పాలని నిశ్చయించుకున్నాడు. రాధిక కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు. ఇంతలో తను వచ్చి మురళి పక్కన కూర్చుంది.

''టమాట ఫ్రై తిన్నారా?'' అడిగింది రాధిక.

''ఊ'' సమాధానమిచ్చాడు మురళి.

''ఎలా వుంది?''

''బావుంది''

''నిజంగా''

''అవును''

''నేనే వండాను. అమ్మ వద్దన్నా వినకుండా వండాను. మీకు నచ్చుతుందో లేదో అని ఎంత టెన్షన్ పడ్డానో!'' సిగ్గుపడుతూ అమాయకంగా చెప్పింది.


ఆ అమాయకత్వానికి మురళికి ముచ్చటేసి తన నుదిటిపై ఓ ముద్దు ఇవ్వాలనుకున్నాడు, కాని తను చెప్పవలసిన విషయం గుర్తొచ్చి అలాగే ఉండిపో యాడు.

''నీ దృష్టిలో శృంగారం అంటే ఏంటి?'' అడి గాడు మురళి. కుండ బద్దలు కొట్టినట్లు మొహం మీదే అడిగేసరికి ఆశ్చర్యపోయింది రాధిక. ఎందుకు అడుగుతున్నాడో అర్థం కాలేదు తనకి.

''శృంగారం అనేది శరీరానికి సంబంధిం

## అశిన్‌కి కితాబు

ఈమధ్యనే బాలీవుడ్‌లోకి కూడా అడుగు పెట్టింది అశిన్. తమిళ చిత్రం 'గజినీ'ని హిందీలో ఆమీర్‌తో తమిళ చిత్ర దర్శకుడు మురుగదాస్ డైరెక్షన్‌లో తయారవుతోంది. ఆమీర్ ఖాన్‌కి జంటగా నటిస్తున్న అశిన్ నట నకు ఆమీర్ కూడా తెగ ఇదైపోతున్నాట్ట. 'కొన్ని సీన్లలో నన్ను కూడా అశిన్ డామినేట్ చేస్తోంది' అంటూ కితాబిచ్చేశాడట. దీంతో తెగ సంబర పడిపోతున్న అశిన్ బాలీవుడ్‌లో మరిన్ని ఆఫర్లు తనకు వస్తాయని ఆశిస్తోంది. మరి ఆమె ఆశలు ఎంతవరకూ నెరవేరతాయో!



చిందా? లేక మనసుకు సంబందించిందా?''

''రెండింటికి సంబంధించింది''

''గుడ్...కానీ మనసులు కలుసుకోకుండా శరీరాలు ఒకటైతే అది శృంగారం ఎలా అవుతుంది?''

''అఫ్‌కోర్స్''

''మొన్నటి వరకు నువ్వెవరో? నేనెవరో? ఇప్పుడు పెళ్లైంది కదా అని మన శరీరాలు కలిస్తే దాన్ని శృంగారం అంటారా? ఒకర్నొకరం అర్థం చేసుకునే వ్యవధి లేకుండా ముహూర్తాలు కుదిరాయి''

మధ్యలోనే రాధిక ''ఉన్న వారం రోజులైనా మీతో ఫోన్లో మాట్లాడాలని ఎంతో ప్రయత్నించాను! ఎప్పుడు ఫోన్ చేసినా పనిలో ఉన్నాను అనేవారు'' అంది.

''అందుకే ఇప్పుడు అర్థం చేసుకుందాం! ఒకర్నొకరం పరిపూర్ణంగా తెలుసుకుందాం! అయినా వారం రోజుల్లో పెళ్ళి అంటే నాకెన్ని పనులుంటాయి? ఎంత హడావిడి ఉంటుంది! ఒక వేళ ఈ వారం రోజుల్లో మనం మాట్లాడుకున్నా ఒకర్నొకరం పూర్తిగా అర్థం చేసుకునేవాళ్లమా? అందుకే ముందు మన మనసులు ఒకటయ్యాకే మన శోభనం జరగాలి అని నేననుకుంటున్నాను. నువ్వేమంటావ్?''

'నువ్వేమంటావ్ అని అడిగారు, అదే పదివేలు. అర్ధాంగి అభిప్రాయం తెలుసుకోవాలన్న సంస్కారం మీకుండటం, మీలాంటి భర్త నాకు దొరకడం, నా అదృష్టం' అనుకుంది మనసులో!

ఏ విధంగా ఆలోచించినా మురళి చెప్పింది అన్ని విధాలా శ్రేయస్కరం అనిపించింది రాధికకి.

''నాకు చాలా సంతోషంగా ఉందండి! ఆ మాట నేనే చెబుదామనుకున్నాను. ఫోటోలు చూసుకుని పెళ్లి చేసుకున్నాం! పెళ్లిలోనే ఒకర్నొకరం చూసుకున్నాం! సడన్‌గా శోభనం అంటే నాకు చాలా ఎంబరాసింగ్‌గా అనిపించింది. ఫస్ట్ టైం కదా!'' అని నాలుక కరుచుకుంది.

''నాకు మాత్రం పదోదా మరి'' మధ్యలో అన్నాడు మురళి.

ఒక్కసారిగా షాక్ అయింది రాధిక, ఆ తర్వాత తేరుకుని మురళి చిలిపితనానికి నవ్వింది. ఆ నవ్వుతో మురళి నవ్వు కూడా పాలుపంచుకుంది.

''అన్నట్టు మనం రేపే బయలుదేరాలి! రేపటితో నా లీవ్స్ అయిపోయాయి. ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలి!''

''అలాగే! అత్తయ్య, మామయ్య కూడా వస్తున్నారా? తీరిగ్గా వస్తారా?''

''రావట్లేదు! అక్కడ ఉండేది మనమిద్దరమే!''

''మీరెళ్లిపోయాక నేనొక్కదాన్నే సాయంత్రం వరకు ఉండాలంటే బోరొస్తుందేమో!''

''బోరొస్తే బిందెతో నీళ్లు పట్టు!''

గలగలా నవ్వింది రాధిక.

''టీవి చూడు. వీక్లీ చదువు. ఇంటి పక్కనుండే నిరంజన్ వైఫ్ నీకోసం ఎదురు చూస్తోంది, తను కూడా సాయంత్రం వరకు ఒంటరిగానే ఉండాలి కదా! ఇప్పట్నుంచి నీకు బెస్ట్‌కంపెనీ ఇస్తుంది!''

''ఏ కంపెనీ! విప్రోనా? ఇన్ఫోసిసా?'' అంది రాధిక.

ఆశ్చర్యపోవడం మురళి వంతైంది. ''యూ నాటీ!'' అన్నాడు. నవ్వు మాత్రం ఇద్దరి పెదాలపై నుండి ప్రవహిస్తూనే ఉంది!

★★★

ఓ చల్లటి సాయంకాలం రెండో ఆట సినిమాకెళ్లి తిరిగొస్తున్నారు. అర్ధరాత్రి, పైగా బైక్‌పై ప్రయాణం, అందునా అది చలికాలం! చలికి గజగజ వణుకుతూ మురళిని గాఢంగా కౌగిలించుకుంది రాధిక. మురళి నరాలు జివ్వుమన్నాయి. గుండె వేగం పెరిగిపోయింది. ఒకవైపు చల్లటిగాలి, మరోవైపు వెచ్చటి కౌగిలి. ఇంతకంటే రొమాంటిక్ సీన్ ఇంకోటుండదేమో అనుకున్నాడు. ఇంతలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది మురళికి. బైకు స్పీడుని కాస్త పెంచాడు. దాంతో రాధికకు చలి ఎక్కువనిపించింది. శ్రీవారి చిలిపితనాన్ని అర్థం చేసుకుని, మనసులోనే నవ్వుకుని, మురళికి మరికాస్త దగ్గరగా జరిగి, మరింత గాఢంగా కౌగించుకుంది. మురళి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఇరువురి శరీరాలు వేడెక్కాయి. ఆ వేడిని చలిగాలి సైతం చల్లార్చలేకుండా పోయింది. వారిపై వెన్నెల వెలుతురు వెండిపోత పోసినట్టుగా పరుచుకుంది. నిర్మానుష్యమైన రోడ్డుపై వెన్నెల వెలుతురులో మెరిసిపోతున్న ఆ జంటను చూసి చందమామ సైతం సిగ్గుపడ్డట్టున్నాడు, ఓ మబ్బు చాటుకు వెళ్ళిపోయాడు. ఆ అనుభూతిని అలాగే ఒడిసిపడుతూ బైక్‌ని ఇంటివైపు పరుగెత్తించాడు మురళి.

రాధికకు ఆ రాత్రి నిద్రాదేవి కరుణించలేదు. ఆ మధుర భావనలోనే మునిగిపోయింది. కానీ మరోవైపు దిగులు కూడా పట్టుకుంది. తను మురళిని అర్థం చేసుకుంది. ఇప్పుడు పరిపూర్ణంగా ప్రేమిస్తోంది. కాని మురళి తనను ప్రేమించడానికి ఇంకా

## మరీ అత్యాశ కదూ?

**జెనీలియా ఇప్పుడు తనకి 50 లక్షలిస్తేనే సినిమా చేస్తానని డిమాండ్ చేస్తున్నట్టు టాలీవుడ్ సినీజనాలు చెప్పుకుంటున్నారు. అయితే అంత భారీ పారితోషికం ఇచ్చేంత క్రేజ్ ప్రస్తుతం ఆమెకి వుందా అని ఆలోచిస్తున్నారు నిర్మాతలు. అదలా వుంటే సినిమాల సంఖ్య తగ్గించుకోడానికే ఇలాంటి డిమాండ్ జెనీలియా చేస్తోందని కొంతమంది అంటుంటే- వచ్చే ఏడాదికల్లా తన రెమ్యునరేషన్ కోటి రూపాయలు కావాలని తెగ ఆశపడుతోందని ఇంకొంత మంది అంటున్నారు. అది కూడా బాలీవుడ్‌లో బిజీ కావాలనే తలంపుతోనేనట.**



ఎన్ని రోజులు? ఆ దిగులే ఆమెని వేధిస్తోంది. ఒకవేళ తను మురళికి ఏ కారణంచేతైనా నచ్చకపోతే...! ఆ ఊహకే గుండె ఆగినంత పనయింది. అలా జరక్కూడదనుకుంటూ బలవంతంగా నిద్రలోకి జారుకుంది.

★ ★ ★

మరో రాత్రి.. ఒకరు ఉత్తరం వైపు, మరొకరు దక్షిణం వైపు తిరిగి పడుకున్నారు. ఇద్దరూ మగత నిద్రలోనే ఉన్నారు. ఒకేసారి ఇద్దరూ దిక్కులు మార్చి తిరిగేసరికి వారి ఆకారాలు ఎదురెదురయ్యాయి. ఇరువురి పెదాలు స్పర్శించుకున్నాయి. మురళి పెదవుల మధ్యనున్న లోతట్టు ప్రాంతంలో, రాధికపై పెదవి సర్దుకుంది. ఒకరి ఊపిరి మరొకరిని తాకి గిలిగింతలు పెడ్తోంది. మెత్తటి పెదాలు మరో మెత్తటి పెదాల్ని అలాగే స్పర్శిస్తున్నాయి. ఇద్దరికీ రసానుభూతి కలుగుతున్నా, నిద్రని నటిస్తున్నారు. ఆ మధురానుభూతిని మనఃస్ఫూర్తిగా అనుభవిస్తున్నారు. క్షణాలు నిముషాలై దొర్లిపోతున్నాయి. మొహమాటం వీడి, చొరవ తీసుకోవాలని మురళి నిర్ణయించుకొని, ఆమె పెదాల్ని తన పెదాలతో అల్లుకునేందుకు ప్రయత్నించే క్షణంలో, రాధిక ఆ వైపు తిరిగింది. మనసులోనే నిట్టూర్చి నిద్రకుపక్రమించాడు మురళి.

★ ★ ★


రోజూ వాళ్ల గురించి, వాళ్ల చిన్ననాటి సంఘటనల గురించి మాట్లాడుకుంటూ ఒకరి భావాల్ని ఒకరు అర్థం చేసుకుంటూ గౌరవించుకుంటూ, అలాగే నిద్దరోతున్నారు. రాధిక నిద్రలోకి జారుకున్నాక, ఆమె మోహాన్ని చూడటం మురళికి అలవాటయింది. ఒక్కోసారి పడుకున్నట్టు నటించి, వెంటనే కళ్లు తెరిచేది రాధిక. దొరికిపోయిన దొంగలా చటుక్కున అటు తిరిగి పడుకునే వాడు మురళి. పొద్దున లేవగానే మురళిని తనివితీరా చూసి అతని పాదాలకు నమస్కరించడం రాధికకు అలవాటుగా మారింది.

ఒకరినొకరు పరిపూర్ణంగా అర్థం చేసుకున్నారు. ఒకర్నొకరు మనఃస్ఫూర్తిగా ప్రేమిస్తున్నారు. కానీ ఆ విషయం మాత్రం పెదవిదాటి బయటపడటంలేదు. 'ముందు నేనే ఎందుకు చెప్పాలి?' అన్న చిన్న ఇగో ఫీలింగ్ ఇద్దరిని బాధిస్తోంది. రోజూ ఒంటరిగా పడుకోవడం ఇద్దరికీ చాలా ఇబ్బందిగా ఉంది. భర్తగా మురళి ఆశించిన దానికంటే ఎక్కువ ప్రేమగానే చూసుకుంటున్నాడు. ఆ ప్రేమను దుర్వినియోగం చేయకుండా కాపాడుకుంటూ తనూ జాగ్రత్తగా మసలుకుంటోంది.

ఇంతలో ఫిబ్రవరి 14, ప్రేమికులరోజు దగ్గరపడుతోంది. ఆ రోజుకున్న మహత్యమో లేక విరహ వేదనను భరించలేని ఒంటరితనమో, 'నేనే ఎందుకు చెప్పాలి?' అనుకున్న రాధికని 'నేనే చెప్తే తప్పేంటి? ప్రేమించేది మా ఆయన్నే కదా!' అనుకునే స్థాయికి తీసుకొచ్చింది. తన మనసులోని ప్రేమను తెలియచెప్పేందుకు అదే తగిన సమయం అని నిర్ణయించుకుంది. ఆ రోజు రానే వచ్చింది. ఉదయం మురళి ఆఫీసుకు వెళ్లేంతవరకు ఏమీ ఎరుగనిదానిలా ఉండిపోయి, సాయంత్రం తెల్లచీర కట్టుకుని, మల్లెపూలు పెట్టుకుని మురళికోసం ఎదురుచూడసాగింది.

కాలింగ్ బెల్ మోగింది.

ఆత్రంగా వెళ్లి తలుపు తీస్తే నిరాశే ఎదురైంది. కొరియర్ బాయ్ వచ్చి ఏదో గిఫ్ట్ బాక్స్ ఇచ్చి వెళ్లాడు. దాన్ని అలాగే సోఫాలో పారేసి, తను అల్లిన కర్చీఫ్ వంక చూడసాగింది. తన మనసులోని మాటని ఖర్చీఫ్‌పై 'ఐ ఎల్ యు' అని ఎంబ్రాయిడరీ చేసింది. ఓ గ్రీటింగ్ కార్డ్ కూడా తయారు చేసింది. ఇంతలో మురళి వచ్చాడు. తెల్లచీరలో మల్లెపూలు పెట్టుకున్న రాధికని చూసి ఆశ్చర్యపోయాడు. రాధికకి దగ్గరగా వచ్చాడు. రాధిక సంతోషంతో ఖర్చీఫ్‌ని మురళికి అందివ్వబోగా మురళి



## బాలీవుడ్ సదా!

**రాబోయే జూన్ నెలకోసం సదా ఆతృతగా ఎదురుచూస్తోంది. ఆమె నటించిన తొలి హిందీ చిత్రం 'దిల్ తో దీవానా హై' సినిమా ఆ నెల్లోనే రిలీజ్ కావడానికి సిద్ధమవుతోంది మరి. బాలీవుడ్ కెరీర్ కోసమే సదా ఓ పెద్ద ఆఫర్ని కూడా ఆమధ్య తిరస్కరించాల్సి వచ్చింది. అదేంటంటారా? రజనీకాంత్‌తో నటించే చాన్స్! 'శివాజీ' సినిమాలో మొట్టమొదటగా హీరోయిన్‌గా అనుకున్నది సదానేనట. కానీ ఆ సినిమా కాల్షీట్లు హిందీ చిత్రం కాల్షీట్లకి క్లాష్ రావడంతో బాలీవుడ్ కెరీర్‌నే కోరుకుని 'శివాజీ'ని వద్దనేసింది. రజనీకాంత్‌తో నటించే చాన్స్ ఇలా తప్పిపోయినందుకు ఎంతో బాధపడుతున్నానంటోంది సదా.**

అది గమనించకుండా, సోఫాపై ఉన్న బాక్స్‌ని చూశాడు.

''ఏంటది? ఓపెన్ చేయలేదా?'' అనడిగాడు.

''మీకొచ్చిందని, ఓపెన్ చేస్తే బాగోదని'' అంది.

తనలో తానే తిట్టుకున్నాడు మురళి. ఆ బాక్స్‌పై పొరపాటున తన పేరే రాసి కొరియర్ చేశాడు. అందులో ఓ తెల్లచీర, మల్లెపూలు, ఓ గ్రీటింగ్‌కార్డ్ ఉన్నాయి. తన ప్రేమని అలా తెలియజెప్పాలనుకున్నాడు. ఆ బాక్స్ తీసుకుని రాధికకు ఇచ్చాడు.

''ఇది నీకే! నేనే పంపాను'' అన్నాడు.

రాధిక ఆశ్చర్యపోతూ అందుకుని ఖర్చీఫ్‌ని, గ్రీటింగ్‌కార్డ్‌ని మురళి చేతికందించింది. ఖర్చీఫ్ మొత్తం విప్పేసరికి, మురళి కళ్లలో నీళ్ళు తిరిగాయి. ఖర్చీఫ్‌ని ముద్దాడి, అందంగా పెయింట్ వేయబడిన గ్రీటింగ్‌కార్డ్‌ని చూశాడు.

ముత్యాల్లాంటి అక్షరాలతో

అందమైన కవిత్వం. రాధిక సృజనాత్మకతకి మురళి నిలువెల్లా పరవశించిపోయాడు.

బాక్స్‌ని ఓపెన్ చేయగానే మల్లెపూల వాసన గుబాళించింది. పూలు తాజాగా ఉన్నాయి. తెల్లటి పట్టు చీరను తడిమి, గ్రీటింగ్ కార్డ్‌ని చూసింది. ద బెస్ట్ అండ్ ద మోస్ట్ బ్యూటిఫుల్ థింగ్స్ ఇన్ ద వరల్డ్ కెనాట్ బి సీన్ ఆర్ టచ్‌డ్, దె ఆర్ జస్ట్ ఫెల్ట్ విత్ ద హార్ట్. అవర్ లవ్ ఈస్ వన్ ఎమాంగ్ దెమ్.

ఆనందభాష్పాలతో మురళిని హత్తుకుంది.

ఆ క్షణం కోసం నిరీక్షిస్తూ, ఆ క్షణం కొరకు దిగులుపడుతూ, ఆ క్షణం కోసం దైవాన్ని వేడుకుంటూ గడిపిన ప్రేమికులు ఆ క్షణం ఎదురైయ్యేసరికి, గాఢంగా పెనవేసుకున్న మనసులు గాలిలో తేలుతూ, విశ్వాన్ని జయించిన విజయగర్వంతో ఓలలాడుతూ, కట్టలు తెంచుకున్న గోదారిలా ఉరకలేస్తూ, ఆనందభాష్పాలు రాలుస్తూ ఒదిగిపోయారు. గాలిదూరే సందులేకుండా అలుముకున్న వారి మనసులు ఆ శుభకార్యానికి ఆ రాత్రే ముహూర్తమని నిర్ణయించాయి.

★ ★ ★

పడకగదిని శుభ్రంగా సర్ది, వాటిమీద మల్లెపూలు చల్లింది రాధిక.

ఆఫీసు నుంచి వస్తూ తీసుకొచ్చిన తీపి పదార్థాలను సర్ది, అగరొత్తులు వెలిగించాడు మురళి. ఇద్దరూ తలంటుస్నానం చేశారు. శోభనం నాటి దుస్తులు వేసుకున్నాడు మురళి. తెల్ల పట్టుచీర, మల్లెపూలతో రెడీ అయింది రాధిక. మురళి, రాధిక కోసం శోభనం గదిలో ఎదురు చూస్తూ వున్నాడు. రాధిక పాలగ్లాసుతో లోపలికి అడుగుపెట్టింది. ఆమె దగ్గరకు వెళ్లి నడుం మీద చేయి వేశాడు. అతడు చేయి వేసిన ప్రాంతంలో తరంగాలు వేల ప్రకంపనాలుగా మారి మెదడు తీరాలని చేరి మెదడుని మొద్దుబారిపోయేలా చేశాయి. మత్తుగా అతని వంక తలపైకెత్తి చూసింది. మెల్లిగా రాధికను తోడ్కొని, మంచం దగ్గరకు తీసుకొచ్చి కూర్చో బెట్టాడు. సగం పాలు తాగి, మిగతా సగం గ్లాసు పాలు రాధిక పెదవుల చెంతకు తీసుకెళ్లాడు. రాధిక ఆ పాలు తాగగానే, అవి పై పెదవిని తగిలి మీసకట్టులా కన్పిస్తోంది. రాధికకు దగ్గరగా వెళ్లి, పెదాలతో ఆ మీసకట్టుని తుడిచాడు మురళి. మెదడు పూర్తిగా చలనం లేనిదై అమాంతం అలాగే వెనక్కు వాలిపోయింది రాధిక. అరచేతిని ముద్దుపెట్టుకొని ఆ చేతి ఉంగరాలను తీస్తూ వేలికో ముద్దును బహుకరిస్తున్నాడు. గాజులు, ఉంగరాలు లేని అందమైన చేతులను మళ్లీ ముద్దాడి చూపుని మెడపై సారించాడు. అక్కడ మంగళసూత్రం మినహా అన్ని గొలుసులను రాధిక ఒంటి నుండి విడదీస్తూ, గొలుసుకో ముద్దు చొప్పున, మెడపై మేడ కట్టాడు. ఆ ముద్దుల వానకి మైకంగా కళ్లు మూసింది రాధిక. అలవాటులేని కొత్త లోకంలోకి వెళ్లిపోయింది. ఆభరణాలన్ని తొలగిస్తూ మురళి కురిపిస్తున్న ముద్దుల వానకి తడిసి ముద్దైపోయింది.

అతడి చూపు ఆమె దుస్తులపై పడింది. ముద్దుల వర్షం మళ్లీ మొదలైంది. ఆరు నెలల క్రితం జరిగిన తొలిరేయిలో, ఇలాంటి ముద్దును దక్కించుకున్నా, ఇంతటి మాధుర్యం మాత్రం ఉండేది కాదు అనిపించింది రాధికకి. అప్పుడు కొత్తగా పెళ్లైన భార్యాభర్తలు, ఇప్పుడు ఒకర్నొకరు పూర్తిగా అర్థం చేసుకున్న ప్రేమికులు. తేడా లేదూ?

అతని కళ్లలోకి సూటిగా చూడలేక, నవ్వుతూ చెవిని ముద్దాడి, సన్నగా అడిగింది, ''మీరిలాగే ఉంటారా?'' అని.

ఎక్కడ సిగ్గుపడాలో అక్కడే సిగ్గుపడాలి. అలా అయితేనే ఆ సిగ్గుకి అందం. శుభకార్యంలోనూ సిగ్గుపడితే సంసారాలు సాగుతాయా? దాంపత్య జీవితం ఏ ఒక్కరి కోసమో కాదు కదా! ఇద్దరి ఆనందాల మేళవింపు. ఆ సత్యాన్ని రాధిక గ్రహించినందుకు మురళికి ముచ్చటేసింది. రాధిక పెదాలపై చిన్న ముద్దిచ్చి, ఆమె మాదిరి మారిపోయాడు.

★ ★ ★

ఉదయం లేవగానే మురళిని చూడగానే సిగ్గుతో వణికిపోయింది. మురళి మాత్రం గాఢ నిద్రలో ఉన్నాడు. తన బట్టలు వెతికిపట్టుకొని బాత్రూంలోకి నడిచింది రాధిక. తలంటు స్నానం చేసి టిఫిన్ చేస్తూ ఆలోచించసాగింది. రాత్రి జరిగిందంతా కలా? నిజమా? జరిగినదంతా నిజమే అని తెలుసు అయినా ఓ అందమైన కలలా అన్పిస్తోంది రాధికకు. మురళి పరిస్థితి అలాగే ఉంది. రాధిక కళ్లలోకి కళ్లు పెట్టి చూడలేక పోతున్నాడు. టిఫిన్ చేశాక, రాధిక వచ్చి మురళి పక్కన నిలబడింది సిగ్గుపడుతూ.

రాధికని ఆప్యాయంగా కౌగిలించుకుని పెదాలపై తియ్యటి ముద్దిచ్చాడు. ''బై'' అని చెప్పి కౌగిలివీడి ద్వారం వద్దకు చేరుకున్నాడు. మురళిని కౌగిలించుకునేందుకు రాధిక వచ్చి అతని చెంతకు చేరగానే, అప్పటికి అదే ఆలోచనతో ఉన్న మురళి సరిగ్గా ఆ సమయంలోనే రాధిక కోసం వెనక్కి తిరిగాడు. కళ్ల ముందే రాధిక కనిపించేసరికి ఆశ్చర్యపోయి, బిగి కౌగిలిలో నలిపేస్తూ గాఢంగా చుంబించాడు. ఇంతలో మురళి సెల్ మోగింది. ''సారీ అండీ! ఒంట్లో బాలేదు! ఆఫీస్‌కి రావట్లేదు'' అని చెప్పి కట్ చేశాడు.

☆



## గిట్టుబాటు బిజినెస్

ఈరోజుల్లో సినిమా తారల్లాంటి వారు సైతం రియల్ ఎస్టేట్ మీదనే తమ సంపాదనల్ని వెచ్చిస్తున్నారు ఎక్కువగా. అలాంటి వాళ్ల జాబితాలో స్నేహ పేరు కూడా ప్రముఖంగా వుంటోంది. ఆమధ్య చెన్నయ్‌లో ఓ కల్యాణమంటపాన్ని కట్టించి రెంట్‌కిస్తున్న స్నేహ అలాంటివి మరికొన్ని నిర్మించాలని ఆలోచిస్తోందిట. అలాగే ఏమాత్రం తన దగ్గర సొమ్ము మిగులు కనిపిస్తున్నా వాటిని తీస్కెళ్లి లాండ్స్ కొనేస్తూ కొంత కాలం గ్యాప్‌తో లాభానికి అమ్మేస్తోం